క్లుప్తంగా

మానవత సదన్‌లో వైద్యశిబిరం



డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని మానవత సదన్‌లో ఆదివారం ఇన్నర్ వీల్ క్లబ్ నిజామాబాద్, ఇందూర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలకు వ్యాక్సిన్‌ను వైద్యురాలు బండారు ఉషా అందజేశారు. చైర్‌పర్సన్ ప్రేమలత, ప్రెసిడెంట్ మమత గుప్తా, మిట్టల్, వైష్ణవి వ్యాక్సిన్లను అందించినట్లు తెలిపారు. కేర్ టేకర్ రమేష్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సునీత జైన్, తేజస్విని, కవిత అగర్వాల్, సదన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగం చేస్తూనే మరో కొలువు



సిరికొండ: మండలంలోని పీసరగుట్ట తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ కారంగుల సాయారెడ్డి గ్రూప్–4లో సీడీఎంఏలో జూనియర్ అకౌంటెంట్‌గా ఎంపికయ్యాడు. నిజామాబాద్ రూరల్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన సాయారెడ్డి గత నెలలో విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీగా ఎంపికై న పీసరగుట్ట తండాలో విధుల్లో చేరాడు. ఈ నెల 14న విడుదల చేసిన గ్రూప్–4 ఫలితాల్లో సీడీఎంఏ మున్సిపల్ విభాగంలో జూనియర్ అకౌంటెంట్‌గాను ఎంపికయ్యాడు. దీంతో వారి కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొనసాగుతున్న సర్వే




నిజామాబాద్ సిటీ: కార్పొరేషన్ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతోంది. నగరంలోని 12వ డివిజన్ పరిధిలో ఆదివారం సిబ్బంది సర్వే నిర్వహించారు. మురికివాడల్లో ఇంటినెంబర్లు సరిగా లేకపోవడంతో ఎన్యుమరేటర్లకు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఖైసర్, నరేందర్ సింగ్ దగ్గరుండి స్థానికులతో మాట్లాడించారు. కాలనీవాసుల సమస్యలను అర్థమయ్యేవిధంగా వివరించి సర్వేకు సహకరించేలా చేశారు.

బీడీ కార్మికుల సంక్షేమానికి కృషి



నిజామాబాద్ సిటీ: బీడీ కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ నిరంతరం కృషిచేస్తుందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ.. కేంద్రం బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేయడానికే సిగరెట్, గుట్కాలను ప్రోత్రహిస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు గోవర్ధన్, రాములు, ఓమయ్య, ముత్రం, నర్సింగరావు, భానుచందర్, చక్రపాణి, హనుమాన్లు, రాధాకుమార్, మహేష్, అలీ ఇమ్రాన్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



ఖలీల్‌వాడి: నగరంలో ఆదివారం విపశ్యన ధ్యాన పరిచయ కార్యక్రమం ఆహ్వాన పత్రికను జిల్లా న్యాయాధికారి సునీత కుంచాల ఆవిష్కరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తి శాస్త్రీయంగా, పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్న ధ్యాన కార్యక్రమంలో అందరు పాల్గొనాలని వారు పేర్కొన్నారు. దీని ద్వారా ఏకాగ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నిజమైన శాంతి, స్వీయముక్తి మార్గం లభిస్తాయన్నారు.

రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాలు అందజేత



మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి గిరిజన హాస్టల్ విద్యార్థులకు ఆదివారం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాలను మాజీ కౌన్సిలర్ కోనేరు సాయికుమార్, డీసీఈబీ సెక్రెటరీ సీతయ్య అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని చదవాలని సూచించారు. హాస్టల్ వార్డెన్ ప్రణయ్, మోడల్ స్కూల్ సాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై పట్టింపేది?

- మాధవనగర్‌లో కంపుకొడుతున్న డ్రెయినేజీలు
- రోడ్లపై పారుతున్న మురుగునీరు
- ఇబ్బందుల్లో కాలనీవాసులు


మాధవనగర్ గ్రామ శివారులోని రోడ్డుపై పారుతున్న మురికి నీరు

నిజామాబాద్ రూరల్: నగర శివారులోని మాధవనగర్‌లో పారిశుధ్య లోపం నెలకొంది. డ్రెయినేజీలు అధ్వానంగా మారడంతోపాటు మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

మాధవనగర్ మూడవ డివిజన్ పరిధిలోని వాహనాల షోరూమ్ వద్ద రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తోంది. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. నిజామాబాద్–హైదరాబాద్ రహదారి ఇరువైపులా డ్రెయినేజీల నిర్మాణం లేకపోవడంతో మురికినీరు అంతా పక్కన ఉన్న ఖాళీ ప్లాట్ల నుంచి రోడ్డుపైకి వచ్చి చేరుతుంది. ఈ మురికి నీరు పైనుంచే వాహనదారులు ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. మాధవనగర్ శివారులో సరైన డ్రెయినేజీలు లేక పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. దీంతో ఆ ప్రాంతం దోమలకు ఆవాసాలుగా మారి విజృంభిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో తాము అనారోగ్యంపాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాధవ్‌నగర్ గ్రామ శివారులో రోడ్డుపై నిత్యం పలువురు అధికారులు రాకపోకలు సాగిస్తుంటారు. అయినా రోడ్డుపై మురుగునీరు చూసి వారు స్పందించకపోవడం విడ్డూరం అని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి..

మాధవ నగర్ గ్రామ శివారులో మురికినీరు రోడ్డుపై పారుతుంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు సమస్యపై దృష్టి సారించి, వెంటనే పరిష్కరించాలి. లేదంటే ప్రజలు పారిశుధ్య లోపంతో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది.

–నరేందర్, మాధవనగర్



మాధవనగర్ గ్రామ శివారులో అధ్వానంగా ఉన్న మురుగుకాలువలు

మహాయుతి కూటమితోనే సంక్షేమం సాధ్యం


మాజీ సీఎం అశోక్‌రావు చౌహాన్‌తో కలిసి మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్ : మరఠ్వాడాలో మహాయుతి కూటమి గెలుపు ఖాయమని, ఈ కూటమి ద్వారానే మహారాష్ట్రలో సంక్షేమం సాధ్యమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌రావు చౌహాన్‌తో కలిసి భోకర్ నియోజకవర్గంలోని బటల, బోర్గం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. బీజేపీ అంటేనే రైతు పక్షపాతి పార్టీ అని, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఇప్పటికే రూ.12వేలు రైతులకు చెల్లిస్తుందని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత రూ.15వేలకు పెంచుతామన్నారు. అన్ని మతాల వయోవృద్ధులు తీర్థయాత్రలకు వెళ్లేందుకు రూ.30వేల ఆర్థికసాయాన్ని అందిస్తున్నామని, వృద్ధాప్య పెన్షన్ కూడా అధికారంలోకి రాగానే రూ.1500లకు పెంచి ఇస్తామన్నారు. దేశం మొత్తం తిరస్కరించిన కాంగ్రెస్ పార్టీని మరాఠ ప్రజలు కూడా బొందపెట్టాలని సూచించారు. మహాయుతి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఇల్లెందుల ప్రభాకర్, ఆనంద్, పవన్ ముందాడ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎండీఎం కార్మికులు



నిజామాబాద్ సిటీ: ఆర్మూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులను సీఐటీయూ చేసిన పోరాటాల ఫలితంగానే తిరిగి విధుల్లోకి తీసుకున్నారని జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తొలగించిన కార్మికులను తిరిగి తీసుకోవాలంటూ చేసిన పోరాటా ఫలితంగా వారిని విధుల్లోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే ఏజెన్సీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, వేతనాలు సకాలంలో చెల్లించాలని కోరారు. నాయకులు శంకర్ గౌడ్, సుజాత, ఎల్లయ్య, గంగాధర్, కటారి రాములు, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

తపాలా శాఖలో సిబ్బంది కొరత

- పనిభారంతో ఉద్యోగులు సతమతం
- ఇబ్బందుల్లో ప్రజలు


అద్దె గదిలో ఉన్న ఇందల్వాయి ప్రధాన తపాలా శాఖ కార్యాలయం

ఇందల్వాయి: గ్రామీణ తపాలా శాఖను సిబ్బంది కొరత వేధిస్తోంది. మండలంలో 23 గ్రామ పంచాయతీలకు తోడు పక్క మండలం డిచ్‌పల్లిలోని రామడ్గు, సుద్దులం గ్రామాలు కూడా ఇందల్వాయి మండల పోస్టల్ బ్రాంచ్‌కే అనుసంధానం అయి ఉన్నాయి. 25 గ్రామాలకు గాను కేవలం 13 మంది బీపీఎమ్‌లు మాత్రమే ఉండటంతో వారిపై అదనపు భారం పడి తపాలా శాఖ సేవల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. దీంతో పెన్షన్‌దారులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఉత్తరాలు, ఇతర ధ్రువ ప్రతాలు, బ్యాంక్, విద్య సంబంధిత డాక్యుమెంట్లు సకాలంలో ప్రజలకు అందక ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ పథకాలకు ప్రచారం కరువు..

పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు పెన్షన్ డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, ఉత్తరాలు, బ్యాంక్ లేఖలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు తదితర సేవలు అందుతున్నాయి. వీటన్నింటిని సకాలంలో ప్రజల చెంతకు చేర్చాలంటే గ్రామానికో బీపీఎమ్‌ని నియమించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు తక్కువ డబ్బులతో ఎక్కువ ప్రయోజనాలు కలిగే అనేక రకాల పథకాలను అందజేస్తుంది. తగిన సిబ్బంది లేక ప్రభుత్వ పథకాలకు ప్రచారం కరువై అవి ప్రజాధరణ పొందలేక పోతున్నాయి.

అన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లోనే..

మండలంలోని అన్ని తపాలా శాఖ కార్యాలయాలు అద్దె భవనాల్లో లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్నాయి. వీటికి ఎక్కడా కూడా సొంత భవనాలు లేక సిబ్బంది, ప్రజలు అవస్థలు పడుతున్నారు. గంటల తరబడి పని చేసే సిబ్బందికి తోడు సేవల నిమిత్తం పోస్ట్ ఆఫీస్‌కి వచ్చేవారు మూత్రశాలలు లేక అవస్థలు పడుతున్నారు.

సౌకర్యాలు మెరుగుపర్చాలి..



ప్రజల సౌకర్యార్థం పోస్ట్ ఆఫీసుల్లో తగినంత సిబ్బందిని నియమించి, సొంత భవనాలు నిర్మించాలి. అలాగే కార్యాలయాల్లో ఎలాంటి సౌకర్యం లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి.

– నోముల శ్రీనివాస్ రెడ్డి, నల్లవెల్లి

విద్వేష రాజకీయాలను వ్యతిరేకించాలి


మాట్లాడుతున్న కేజీ రామచందర్

నిజామాబాద్ నాగారం: మతోన్మాద, విద్వేష రాజకీయాలను వ్యతిరేకించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కేజీ రామచందర్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం వామపక్ష పార్టీల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ గడ్డమీద మతోన్మాదానికి చోటు లేదని, చాటి చెప్పాల్సిన బాధ్యత తెలంగాణ పౌర సమాజం మీద ఉందన్నారు. ఆవైపుగా ప్రజలను మరింత చైతన్యం చేస్తామన్నారు. నాయకులు రమేష్‌బాబు, సుధాకర్, ఆకుల పాపయ్య, శ్రీనివాస్, ఖాజా మొయినుద్దీన్, వనమాల కృష్ణ, పెద్ది వెంకట్రాములు, కంజర భూమయ్య వేల్పూర్ భూమయ్య, దేవారం, సుధాకర్, నూర్జహాన్, వెంకటేష్, గంగాధర్, సాయన్న, సంధ్యారాణి, శ్రీధర్, గణేష్, విగ్నేష్, మురళి, రమేష్, కిషన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

బడికి ప్రహరీ నిర్మించాలి

రుద్రూర్: కోటగిరిలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఒక కోరుతున్నారు. బడికి ప్రహరీ లేనందున విద్యార్థులు విరామ సమయంలో ప్రధాన రహదారిపైకి వస్తున్నారని దీంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి పాఠశాలకు ప్రహరీ నిర్మించి, బడిలోని సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరించాలి



పెర్కిట్: జేఈఈ మెయిన్స్ దరఖాస్తు సమస్యలను పరిష్కరించాలని వామపక్షాల విద్యార్థి సంఘం నాయకులు కోరారు. ఈమేరకు వారు ఆదివారం పెర్కిట్‌లో బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆధార్, ఎస్సెస్సీలో వివరాలు తేడాగా ఉంటే దరఖాస్తు కావడం లేదని విన్నవించారు. సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించే విధంగా కృషి చేస్తా ఎంపీ సురేష్‌రెడ్డి అన్నారు. నాయకులు నాగరాజు, షాహిద్, కాంత్రి, ఖాలేద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మోర్తాడ్: భీమ్‌గల్ మున్సిపల్ కౌన్సిలర్లు ఆదివారం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఆదివారం వారికి పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కౌన్సిలర్లు సీహెచ్ గంగాధర్, బోర్ లింగం, వీడీసీ అధ్యక్షుడు చెవ్వ అశోక్, సహకార సంఘం డైరెక్టర్ దశగౌడ్, ఊాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత కేటీఆర్‌కు లేదు



ఆర్మూర్: కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని, ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత మాజీ మంత్రి కేటీఆర్‌కు లేదని టీపీసీసీ అధికార ప్రతినిధి ఏబీ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా స్వామ్యంలో నాయకులు మాట్లాడే భాషను బట్టి ప్రజల్లో గౌరవం పెరుగుతుంది. కానీ కేటీఆర్ భాష చూసి ప్రజలు అసహ్యించుకుంటు న్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు కోలా వెంకటేష్, సాయిబాబగౌడ్, దూదిగాం ప్రమోద్, అజ్జు, హబీబ్, బట్టు శంకర్, అబ్దుల్ ఫయీమ్, ఫయాజ్, షేక్ పాషా, బాలకిషన్, రాజ్‌కుమార్ ఉన్నారు.

ఆధ్యాత్మికం..

సేవామార్గంలో యువత ముందుండాలి



ధర్పల్లి: ఆధ్యాత్మికత, సేవా మార్గంలో యువత ముందుండాలని సత్యసాయి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రేకులపల్లిలో ఆదివారం సత్యసాయి సంస్థల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. శారీరక, మానసిక ప్రశాంతతకు ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికత అవసరమని అన్నారు. అనంతరం గ్రామంలో సత్యసాయి రథం ఊరేగింపు నిర్వహించి, స్వామివారి కీర్తనలను ఆలాపించారు.

ఘనంగా బోనాల పండుగ



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. కోటగల్లి మాలసంఘం అధ్యక్షుడు సక్కి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సాదు అనిల్, కోశాధికారి సక్కి రాములు, సుంకరి లక్ష్మీనారాయణ, సక్కి సతీష్, నల్ల బాలరాజ్, నల్ల రాజారావు, నల్ల ప్రసాద్, సక్కి శ్రావణ్, నల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం


పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

డిచ్‌పల్లి: మండల కేంద్రం శివారులోని బొమ్మల గుండు విఘ్నేశ్వర శివాంజనేయ ఆలయంలో ఆలయ నిర్మాణకర్త ఎర్రం పోశెట్టి ఆధ్వర్యంలో కార్తీక ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో యజ్ఞం, శివపార్వతుల కల్యాణం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. భూమయ్య మహారాజ్ గాన కచేరి నిర్వహించారు. దాతలు మురళి, కంకణాల సంతోష్, భక్తులకు అన్నదానం నిర్వహించారు.


యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

నుడా చైర్మన్‌కు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నుడా చైర్మన్ కేశవేణును ఆదివారం జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గదారి సంజీవ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అలాగే త్వరలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. గడ్డం సతీష్ రెడ్డి, ల్యాబ్ గంగారెడ్డి, నల్ల సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడుగు గంగాధర్‌కు..



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్‌ను ఆదివారం జిల్లాకేంద్రంలో పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఆర్మూర్ కౌన్సిలర్ భూషణం, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మార్కండేయ మందిరం పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా టీవీఎస్ గంగాధర్, ఉపాధ్యక్షుడిగా భోగ సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా గుంటుక ఆంజనేయులు, కార్యదర్శిగా గణపురం రాజేశ్వర్, కోశాధికారిగా కడగుంట్ల గణేష్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,900	వెండి(కిలో)	93,700
22 క్యారెట్స్	71,132		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
జిర్నుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్స్)

స్క్రీన్-1	మట్కా (తెలుగు)-10.25,4.35, 10.40 లక్కీ భాస్కర్(తెలుగు)-1.40,7.35
స్క్రీన్-3	అమరన్(తెలుగు)-1.25 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ (తెలుగు)-9.30,12.50, 4.10,7.30,10.50
స్క్రీన్-2	మట్కా(తెలుగు)-12.10,3.35,7.00, 10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 9.50 సింగం అగైన్ (హిందీ)-1.20 లక్కీ భాస్కర్ -4.30,7.45,11.00
స్క్రీన్ -4	భూల్ భులయ్యా (హిందీ)=12.35 క(తెలుగు)-4.00 అమరన్(తెలుగు)-7.15 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899